# APPSC: Panchayat Secretary - 2014 Paper - II

హాల్ టికెట్ నం.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

**SP/069** **2014**

## RURAL DEVELOPMENT AND PROBLEMS IN RURAL AREAS WITH SPECIAL REFERENCE TO ANDHRA PRADESH

Series వర్గము **B**

**(English & Telugu Versions)**

**Paper – II**

*Time : 150 Minutes* *Max. Marks : 150*

*సమయము : 150 నిమిషములు* *మొత్తం మార్కులు : 150*

### INSTRUCTIONS (నిర్దేశములు)

1. **Please check the Test Booklet and ensure that it contains all the questions. If you find any defect in the Test Booklet or Answer Sheet, please get it replaced immediately.**

   ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూచుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను.

2. **The Test Booklet contains 150 questions. Each question carries 1 mark.**

   ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి. ఒక్కొక్క ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది.

3. **The Question Paper is set in English and translated into Telugu language. The English version will be considered as the authentic version for valuation purpose.**

   ప్రశ్నపత్రము ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి తర్జుమా చేయబడినది. సమాధాన పత్రము వాల్యు చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్నపత్రము ప్రామాణికముగా తీసుకొనబడును.

4. **The Test Booklet is printed in four (4) Series, viz. [A] [B] [C] [D]. The Series, [A] or [B] or [C] or [D] is printed on the right-hand corner of the cover page of the Test Booklet. Mark your Test Booklet Series [A] or [B] or [C] or [D] in Part C on side 1 of the Answer Sheet by darkening the appropriate circle with Blue/Black Ball point pen.**

   ప్రశ్న పత్రము నాలుగు వర్గములలో (Series) అనగా [A] [B] [C] [D] వర్గములలో ముద్రించబడినది. ఈ వర్గములను [A] గాని [B] గాని [C] గాని [D] గాని ప్రశ్న పత్రము యొక్క కవరు పేజీ కుడివైపు మూలలో ముద్రించబడినది. మీకివ్వబడిన ప్రశ్న పత్రము యొక్క వర్గము (Series) [A] గాని [B] గాని [C] గాని [D] గాని సమాధాన పత్రము ఒకటవ వైపు పార్ట్ C నందు అందుకోసము కేటాయించబడిన వృత్తమును బ్లు/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో నల్లగా రుద్ది నింపవలెను.

   **Example to fill up the Booklet Series**

   **If your Test Booklet Series is A, please fill as shown below :**

   ● Ⓑ Ⓒ Ⓓ

   ***If you have not marked the Test Booklet Series at Part C of side 1 of the Answer Sheet or marked in a way that it leads to discrepancy in determining the exact Test Booklet Series, then, in all such cases, your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

   *మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (**Series**) సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో గుర్తించకపోయినా లేక గుర్తించిన వర్గము ప్రశ్నపత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వివాదమునకు దారి తీసేదిగా ఉన్నా అటువంటి అన్ని సందర్భములలో, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే సమాధాన పత్రము పరిశీలించబడదు (**invalidated**). దీని గురించి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.*

23022014

1. Which vitamin is formed in the human body by exposure to sunlight ?
   (1) A
   (2) D
   (3) K
   (4) E

2. The population of which tribal community is diminishing fast in recent years ?
   (1) Koya
   (2) Chenchu
   (3) Bagatha
   (4) Yanadi.

3. Committee appointed for studying implementation of land reforms in Andhra Pradesh is
   (1) Balwant Rai Mehta Committee
   (2) B.P.R. Vithal Committee
   (3) Koneru Ranga Rao Committee
   (4) M.S. Swaminathan Committee

4. To which local body is election held on non-party basis ?
   (1) Gram Panchayat
   (2) Mandal Praja Parishad
   (3) Zilla Praja Parishad
   (4) Gram Sabha

5. Mandal Praja Parishad President is elected by
   (1) ZPTC members
   (2) MPTC members of the Mandal
   (3) ZPTC and MPTC members
   (4) Sarpanches of the Mandal Praja Parishad

1. సూర్యరశ్మి ద్వారా లభించే విటమిన్
   (1) A
   (2) D
   (3) K
   (4) E

2. కాల క్రమంలో గణనీయంగా జనాభా తగ్గుతున్న గిరిజన జాతి
   (1) కోయ
   (2) చెంచు
   (3) బగత
   (4) యానాది

3. మన రాష్ట్రంలో భూసంస్కరణల అమలు పై వేయబడిన అధ్యయన కమిటి
   (1) బల్వంత రాయ్ మెహతా కమిటి
   (2) బి.పి.ఆర్. విఠల్ కమిటి
   (3) కోనేరు రంగారావు కమిటి
   (4) ఎం.ఎస్. స్వామినాథన్ కమిటి

4. ఏ స్థానిక సంస్థకి ఎన్నిక పార్టీ రహితంగా జరుగుతుంది
   (1) గ్రామ పంచాయతి
   (2) మండల ప్రజా పరిషత్
   (3) జిల్లా ప్రజా పరిషత్
   (4) గ్రామ సభ

5. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుణ్ణి ఎన్నుకునేవారు
   (1) ZPTC సభ్యులు
   (2) మండల ప్రజాపరిషత్‌లోని MPTC సభ్యులు
   (3) ZPTC మరియు MPTC సభ్యులు
   (4) మండల ప్రజా పరిషత్‌లోని సర్పంచ్‌లు

6. Who is the present Commissioner of State Election Commission of our state ?

(1) Bhanwarlal

(2) Jannat Hussain

(3) Ramakanth Reddy

(4) V.S. Sampath

7. The status of District Collector in Zilla Praja Parishad meetings in our state is

(1) Ex-officio member

(2) Permanent invitee

(3) Vice-chairman

(4) Chairman

8. Which district of our state has maximum wind mills producing energy ?

(1) Anantapur

(2) Karimnagar

(3) Visakhapatnam

(4) Adilabad

9. How many Members of Legislative Council are elected by local bodies ?

(1) 31

(2) 25

(3) 22

(4) 20

10. Next to agriculture, which activity provides maximum employment in rural areas in Andhra Pradesh ?

(1) Poultry

(2) Dairy

(3) Cottage industries

(4) Handloom sector

6. ప్రస్తుత మన రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఎవరు

(1) భన్వర్‌లాల్

(2) జన్నత్ హుస్సేన్

(3) రమాకాంత్ రెడ్డి

(4) వి.ఎస్. సంపత్

7. మన రాష్ట్రంలో జిల్లా కలెక్టరు జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో

(1) పదవి రీత్యా సభ్యులు

(2) శాశ్వత ఆహ్వానితులు

(3) ఉపాధ్యక్షులు

(4) అధ్యక్షులు

8. మన రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎక్కువ వాయు శక్తి (Wind Energy) ఉత్పత్తి కేంద్రాలు ఉన్నవి

(1) అనంతపూర్

(2) కరీంనగర్

(3) విశాఖపట్టణం

(4) ఆదిలాబాదు

9. రాష్ట్ర శాసన మండలిలో స్థానిక సంస్థల ద్వారా ఎన్నికయ్యే MLC ల సంఖ్య

(1) 31

(2) 25

(3) 22

(4) 20

10. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తరువాత గ్రామీణ ప్రజలు ఆధారపడే రంగం

(1) కోళ్ళపరిశ్రమ

(2) పాడి పరిశ్రమ

(3) కుటీరపరిశ్రమ

(4) చేనేతరంగం

11. XIII Finance Commission Grants allocated to Mandal Praja Parishads are supposed to be utilised for
   (1) Construction of drains
   (2) Extension of pipelines
   (3) Maintenance of hand pumps
   (4) Repairs to office building

12. The minimum age limit for sanction of Old Age Pension under NOAP Scheme is
   (1) 62 years
   (2) 65 years
   (3) 70 years
   (4) 60 years

13. The main objective of Pradhan Mantri Gram Sadak Yojana programme is
   (1) to develop road network to villages
   (2) to formulate micro plans for villages
   (3) to develop social forestry in villages
   (4) to provide electricity to all villages

14. What binds members of a Self Help Group (SHG) together ?
   (1) Saving and thrift
   (2) Self-interest
   (3) Grudge against others
   (4) Community

15. Which factor is ***not*** considered to declare the Mandal as a 'Drought Mandal' ?
   (1) Rainfall
   (2) Crop area and crop cutting experiment
   (3) Dry spell
   (4) Poverty

11. 13 వ ఆర్థిక సంఘం ద్వారా మండల ప్రజాపరిషత్తుకు లభించే నిధులు ఈ క్రింది దానికి ఉపయోగిస్తారు
   (1) కాలువల నిర్మాణం కోసం
   (2) పైపులైన్ల విస్తరణ కోసం
   (3) చేతి పంపుల నిర్వహణ కోసం
   (4) కార్యాలయ భవన మరమ్మత్తులకొరకు

12. జాతీయ వృద్ధాప్య పెన్షను పథకం క్రింద వృద్ధాప్య పెన్షను పొందడానికి కనీసవయోపరిమితి
   (1) 62 సంవత్సరాలు
   (2) 65 సంవత్సరాలు
   (3) 70 సంవత్సరాలు
   (4) 60 సంవత్సరాలు

13. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజనా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యము
   (1) గ్రామాలకి రహదారుల అభివృద్ధి
   (2) గ్రామాలకి సూక్ష్మ ప్రణాళికలు తయారు చేయుట
   (3) గ్రామాలలో సామాజిక అడవుల అభివృద్ధి చేయుట
   (4) అన్ని గ్రామాలకి విద్యుచ్ఛక్తి సరఫరాచేయుట

14. స్వయం సహాయక సంఘాల సభ్యులను ఏది సంఘటితంగా ఉంచుతుంది
   (1) పొదుపు మరియు మితవ్యయం
   (2) స్వీయ ప్రయోజనం
   (3) ఇతరుల యెడల ద్వేష భావం
   (4) కులము

15. ఒక మండలాన్ని కరవు మండలంగా ప్రకటించడానికి దేనిని పరిగణనలోకి తీసుకొనరు
   (1) వర్షపాతము
   (2) పంటవిస్తీర్ణము మరియు పంటదిగుబడిగణన ప్రయోగం
   (3) వర్షాభావ సమయం
   (4) పేదరికం

16. The main objective of the Indira Jala Praba programme is
(1) Provide irrigation to land assigned to the SCs/STs
(2) Purchase of land for distribution to SCs/STs
(3) To distribute Government lands to SCs/STs
(4) To develop lands of all farmers in rural areas

17. Modified Area Development Agency is for the upliftment of
(1) Tribals
(2) SCs
(3) BCs
(4) Minorities

18. How many standing committees shall be constituted in the Zilla Parishad ?
(1) 5
(2) 6
(3) 7
(4) 8

19. Who is the Registrar of Births and Deaths in Gram Panchayat ?
(1) MRO
(2) Mandal Revenue Inspector
(3) Sarpanch
(4) Panchayat Secretary

20. Vermicompost is a/an
(1) inorganic fertilizer
(2) toxic substance
(3) organic biofertilizer
(4) synthetic fertilizer

16. ఇందిరా జలప్రభ యొక్క ముఖ్య ఉద్దేశ్యము
(1) SC/ST లకి కేటాయించిన భూములకు సాగునీటి వసతి కల్పించడం
(2) SC/ST లకి పంపిణీ కోసం భూమిని కొనుగోలుచేయడం
(3) ప్రభుత్వ భూములను SC/ST లకి పంపిణీ చేయడం
(4) గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులందరి భూములను అభివృద్ధి చేయడం

17. మాడిఫైడ్ ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ (MADA) ఎవరి శ్రేయస్సు కోసం
(1) గిరిజనులు
(2) షెడ్యూలు కులాలవారు
(3) వెనుకబడిన తరుగతులు
(4) అల్ప సంఖ్యక వర్గాలు

18. జిల్లా ప్రజాపరిషత్తులో ఎన్ని స్థాయీ సంఘాలు ఏర్పాటు చేయాలి
(1) 5
(2) 6
(3) 7
(4) 8

19. గ్రామ పంచాయతీలో జననముల, మరణముల రిజిస్ట్రారు ఎవరు
(1) MRO
(2) మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టరు
(3) సర్పంచ్
(4) పంచాయతి కార్యదర్శి

20. వర్మి కంపోస్టు అనేది ఒక
(1) రసాయన ఎరువు
(2) విషతుల్యమైన పదార్థము
(3) సేంద్రీయ జీవసంబంధమైన ఎరువు
(4) కృత్రిమంగా తయారు చేసిన ఎరువు

21. Who is the regular Statutory Auditor for Gram Panchayat ?

(1) Comptroller and Auditor General of India

(2) Director of State Audit

(3) Director of Treasuries and Accounts

(4) Accountant General

22. Credit balance of bank column in Cash Book shows

(1) Overdraft

(2) Cash deposited in the bank

(3) Cash withdrawn from the bank

(4) Opening balance

23. Which of the following is ***not*** a current asset ?

(1) Closing stock

(2) Debtors

(3) Cash in hand

(4) Plant and Machinery

24. Which Article of the Constitution of India deals with Reservation of seats in Panchayats ?

(1) Article 243 A

(2) Article 243 B

(3) Article 243 C

(4) Article 243 D

25. Which of the following is correct ?

(1) Liabilities = Capital + Assets

(2) Capital = Assets – Liabilities

(3) Capital = Assets + Liabilities

(4) Assets = Liabilities × Capital

21. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు ?

(1) భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

(2) స్టేట్ ఆడిట్ సంచాలకులు

(3) ట్రెజరీలు మరియు లెక్కల శాఖ సంచాలకులు

(4) అకౌంటెంట్ జనరల్

22. నగదు పుస్తకం బ్యాంకు వరుసలో క్రెడిట్ నిల్వదేనిని సూచిస్తుంది

(1) ఓవర్ డ్రాఫ్ట్

(2) బ్యాంకులో డిపాజిట్ చేసిన నగదు

(3) బ్యాంకు నుంచి తీసిన నగదు

(4) ప్రారంభపు నిల్వ

23. ఈ క్రింది వాటిలో ప్రస్తుత ఆస్తి (Current Asset) కానిది

(1) ముగింపు సరుకు

(2) ఋణ గ్రస్తులు

(3) చేతిలో ఉన్న నగదు

(4) ప్లాంటు మరియు యంత్రాలు

24. రాజ్యాంగంలోని ఏ ప్రకరణం పంచాయతీలలో సీట్ల రిజర్వేషను గురించి ప్రస్తావిస్తుంది

(1) ప్రకరణ 243 A

(2) ప్రకరణ 243 B

(3) ప్రకరణ 243 C

(4) ప్రకరణ 243 D

25. ఈ క్రింది వాటిలో ఏది సరైనది

(1) అప్పులు = మూలధనం + ఆస్తులు

(2) మూలధనం = ఆస్తులు – అప్పులు

(3) మూలధనం = ఆస్తులు + అప్పులు

(4) ఆస్తులు = అప్పులు × మూలధనం

26. Expenditure incurred for increasing seats in the cinema hall is

(1) Capital expenditure
(2) Revenue expenditure
(3) Deferred revenue expenditure
(4) Contingent expenditure

27. Ramesh and Suresh are equal partners in a business. They admitted Krishna for 1/7[th] share. The new ratio of Ramesh and Suresh is

(1) 4/7 : 1/7
(2) 3/7 : 3/7
(3) 6/7 : 1/7
(4) 1/7 : 4/7

28. Which of the following is a non-cash expense ?

(1) Depreciation
(2) Salary paid
(3) Rent paid
(4) Transport charges

29. Recovery of bad debt is a

(1) Revenue expenditure
(2) Revenue receipt
(3) Deferred revenue expense
(4) Capital receipt

30. Cash discount allowed to debtors should be credited to

(1) Debtors Account
(2) Purchase Account
(3) Discount Account
(4) Sales Account

26. సినిమా హాలులో సీట్లు పెంచడానికి చేసిన ఖర్చు

(1) పెట్టుబడి ఖర్చు
(2) రాబడి ఖర్చు
(3) వాయిదావేసిన రాబడి ఖర్చు
(4) ఆగంతుక ఖర్చు

27. వ్యాపారంలో రమేష్ మరియు సురేష్‌లు సమాన భాగస్తులు 1/7 వ వంతు వాటాతో కృష్ణ అనే భాగస్తుని చేర్చుకున్నారు. రమేష్ మరియు సురేష్‌ల మధ్య కొత్త నిష్పత్తి

(1) 4/7 : 1/7
(2) 3/7 : 3/7
(3) 6/7 : 1/7
(4) 1/7 : 4/7

28. ఈ క్రింది వాటిలో నగదు సంబంధిత కాని ఖర్చు ఏది ?

(1) తరుగుదల
(2) జీతాల చెల్లింపు
(3) అద్దె చెల్లింపు
(4) రవాణా చార్జీలు

29. రాని బాకీ తిరిగి వసులైంది

(1) రాబడి ఖర్చు
(2) రాబడి వసూలు
(3) వాయిదా వేయబడిన రాబడి ఖర్చు
(4) మూలధన వసూళ్ళు

30. ఋణగ్రస్తులకు ఇచ్చిన నగదు డిస్కౌంట్ ఈ క్రింది ఖాతాకు క్రెడిట్ చేయాలి

(1) ఋణగ్రస్తులు ఖాతా
(2) కొనుగోలు ఖాతా
(3) డిస్కౌంట్ ఖాతా
(4) అమ్మకాలు ఖాతా

**31.** Maximum cultivable land in India is sown with

(1) Wheat

(2) Rice

(3) Sugarcane

(4) Oilseeds

**32.** The functioning of the Indian economy being different from that of the economies of the western countries was first propounded by

(1) Dadabhai Naoroji

(2) Mahadev Govind Ranade

(3) M. Visveswarayya

(4) V.G. Kale

**33.** What is the approximate percentage of population dependent on agriculture in India ?

(1) 20 percent

(2) 35 percent

(3) 60 percent

(4) 70 percent

**34.** The branch of agriculture, which deals with the feeding, breeding and health of the domestic animals, is called

(1) Dairy Science

(2) Veterinary Science

(3) Poultry

(4) Pisciculture

**35.** What is White Revolution ?

(1) Increase in agricultural production

(2) Increase in industrial production

(3) Increase in milk production

(4) Increase in mineral production

**31.** మన దేశంలో అధిక విస్తీర్ణంలో సాగుబడి చేసేవి

(1) గోధుమ

(2) వరి

(3) చెరకు

(4) నూనెగింజలు

**32.** భారత ఆర్థిక వ్యవస్థ గమనం పాశ్చాత్యదేశాల ఆర్థిక వ్యవస్థల కంటె భిన్నమైనదని మొదట ఎవరు ప్రతిపాదించారు

(1) దాదాభాయ్ నౌరోజి

(2) మహాదేవ్ గోవింద్ రనడే

(3) ఎం. విశ్వేశ్వరయ్య

(4) వి.జి. కలే

**33.** భారత దేశంలో వ్యవసాయం మీద ఆధారపడే ఇంచుమించు జనాభా శాతం

(1) 20 శాతం

(2) 35 శాతం

(3) 60 శాతం

(4) 70 శాతం

**34.** ఏ వ్యవసాయ శాస్త్ర విభాగము పెంపుడు జంతువుల పాలన, పునరుత్పత్తి, సంరక్షణ గురించి వివరించేది

(1) డెయిరీ సైన్సు

(2) వెటరినరీ సైన్సు

(3) పౌల్ట్రీ

(4) పిస్సికల్చర్

**35.** శ్వేత విప్లవం అనగా నేమి

(1) అధిక వ్యవసాయోత్పత్తులు

(2) అధిక పారిశ్రామిక ఉత్పత్తి

(3) అధిక పాల ఉత్పత్తి

(4) అధిక ఖనిజోత్పత్తి

36. Name of the 'rice bowl' region of India is

(1) Kerala

(2) Krishna-Godavari Delta Region

(3) North-Eastern Region

(4) Western Region

37. What is Land Ceiling ?

(1) To fix rural land holdings at the existing level

(2) To fix land area for irrigation purposes

(3) To fix urban land holdings at the existing level

(4) To fix the quantum of land holdings by a family

38. In India, who is the father of Green Revolution ?

(1) M.S. Swaminathan

(2) Gary Becker

(3) Norman E. Borlaug

(4) Kurien

39. The new agricultural strategy called Green Revolution was initiated in

(1) 1950

(2) 1961

(3) 1965

(4) 1977

40. NABARD was established on the recommendations of

(1) Narasimham Committee

(2) Shivaraman Committee

(3) Public Accounts Committee

(4) Rangarajan Committee

36. భారత దేశంలో 'వరి ధాన్యాగారము' (Rice bowl) ఏ ప్రాంతము

(1) కేరళ

(2) కృష్ణా-గోదావరి డెల్టా ప్రాంతము

(3) ఈశాన్య ప్రాంతం

(4) పశ్చిమ ప్రాంతం

37. భూపరిమితి అనగా

(1) గ్రామీణ భూపరిమితిని యథాతథంగా నిర్ణయించడం

(2) నీటి పారుదల కోసం పరిమితిని నిర్ణయించడం

(3) పట్టణ ప్రాంత భూ పరిమితులను యథాతథంగా నిర్ణయించడం

(4) ఒక కుటుంబానికి ఎంత భూమి ఉండాలి అనే పరిమితిని నిర్ణయించడం

38. భారత దేశంలో హరిత విప్లవ పితామహుడు ఎవరు

(1) ఎం.ఎస్. స్వామినాథన్

(2) గ్యారీ బెకర్

(3) నార్మన్ ఇ. బోర్లాగ్

(4) కురియన్

39. హరిత విప్లవమనే నూతన వ్యవసాయ పంథా ఎప్పుడు మొదలైనది

(1) 1950

(2) 1961

(3) 1965

(4) 1977

40. నాబార్డ్ అనే సంస్థ ఏ కమిటీ సిఫార్సుమేరకు స్థాపించబడినది

(1) నరసింహమ్ కమిటి

(2) శివరామన్ కమిటి

(3) ప్రజా పద్దుల కమిటి

(4) రంగరాజన్ కమిటి

41. Which one of the following is ***not*** correctly matched ?

| | | | |
|---|---|---|---|
| (1) | Rural Credit | : | NABARD |
| (2) | Industrial Finance | : | SIDBI |
| (3) | Rural Housing | : | SJSRY |
| (4) | Rural Livelihoods | : | NRLM |

42. NABARD was set up as an apex bank in

(1) 1947
(2) 1983
(3) 1982
(4) 1996

43. NAFED is an organization dealing with

(1) Nagpur orange growers
(2) National level farmers
(3) Marketing agency for inter-state marketing of agricultural products
(4) Sericulture farmers

44. AGMARK is a certificate of

(1) Quality
(2) Price
(3) Weight
(4) Packaging

45. Food Corporation of India (FCI) does ***not*** deal with

(1) Storing food grains
(2) Selling food grains
(3) Purchasing food grains
(4) Growing food grains

46. The prices at which the government purchases food grains from farmers for maintaining the Public Distribution System is known as

(1) Market price
(2) Procurement price
(3) Issue price
(4) Ceiling price

41. ఈ క్రింది వాటిలో ఏది సరియైన జత కాదు

| | | | |
|---|---|---|---|
| (1) | గ్రామీణ పరపతి | : | NABARD |
| (2) | పారిశ్రామిక పెట్టుబడి | : | SIDBI |
| (3) | గ్రామీణ గృహవసతి | : | SJSRY |
| (4) | గ్రామీణ జీవనోపాధులు | : | NRLM |

42. NABARD ని కేంద్రీయ బ్యాంకుగా (apex bank) ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు

(1) 1947
(2) 1983
(3) 1982
(4) 1996

43. NAFED అనే సంస్థ దేనికి సంబంధించినది

(1) నాగపూర్ ఆరంజ్ ఉత్పత్తిదారులు
(2) జాతీయ స్థాయి వ్యవసాయదారులు
(3) వ్యవసాయోత్పత్తుల అంతరరాష్ట్రీయ మార్కెటింగ్ సంస్థ
(4) సెరికల్చర్ వ్యవసాయదారులు

44. AGMARK అనేది దేనికి సంబంధించిన ధృవీకరణ

(1) నాణ్యత
(2) ధర
(3) బరువు
(4) ప్యాకేజింగ్

45. భారత ఆహార సంస్థ (FCI) నిర్వహించే బాధ్యత కానిది

(1) ఆహార ధాన్యాల నిల్వ
(2) ఆహార ధాన్యాల విక్రయం
(3) ఆహార ధాన్యాల కొనుగోలు
(4) ఆహార ధాన్యాల ఉత్పత్తి

46. ప్రజాపంపిణీకోసం ఉత్పత్తి దారుల నుండి ప్రభుత్వం కొను గోలుచేసే ధరని ఏమంటారు

(1) మార్కెట్ ధర
(2) సేకరణ ధర
(3) ఇష్యూ ధర
(4) పరిమితి ధర

47. The brand name of the 12-digit unique identification number assigned to each individual in the country is

(1) Pehchan

(2) Maadhyam

(3) Aadhar

(4) Aabhar

48. Which Article of the Indian Constitution provides for the institution of Panchayati Raj ?

(1) Article 36

(2) Article 39

(3) Article 40

(4) Article 48

49. What was the reason for Gandhiji's support for decentralization of power ?

(1) Decentralization ensures participation of the people in democracy

(2) India had decentralization of power in the past

(3) Decentralization would lead to industrial development

(4) Decentralization can prevent communalism

50. Which of the following is *not* a Panchayati Raj Institution ?

(1) Gram Sabha

(2) Gram Panchayat

(3) Zilla Parishad

(4) Village Cooperative Society

51. The level of income at which a person can barely subsist is known as

(1) Minimum standard

(2) Food security

(3) Poverty line

(4) Poverty level

47. ప్రతి పౌరుడికి గుర్తింపుగా కేటాయించే పన్నెండు అంకెల ప్రత్యేక సంఖ్య విశిష్ట నామము ఏది

(1) పెహచాన్

(2) మాధ్యమ్

(3) ఆధార్

(4) అభార్

48. రాజ్యాంగంలోని ఏ ప్రకరణ పంచాయితి రాజ్ సంస్థల గురించి ప్రస్తావించినది

(1) 36వ ప్రకరణం

(2) 39వ ప్రకరణం

(3) 40వ ప్రకరణం

(4) 48వ ప్రకరణం

49. గాంధీజీ అధికారవికేంద్రీకరణకు మద్దతు తెలుపడానికి కారణం

(1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకి భాగ స్వామ్యం కల్పిస్తుంది

(2) భారత దేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉన్నది

(3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారి తీస్తుంది

(4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది

50. ఈ క్రింది వాటిలో ఏది పంచాయితి రాజ్ సంస్థ కాదు

(1) గ్రామ సభ

(2) గ్రామ పంచాయతి

(3) జిల్లా పరిషత్

(4) గ్రామ సహకార సంస్థ

51. వ్యక్తి కేవలం జీవించుటకవసరమైన ఆదాయ స్థాయిని పిలిచేది

(1) కనిష్ఠ స్థాయి

(2) ఆహార భద్రత

(3) పేదరిక రేఖ

(4) పేదరిక స్థాయి

52. When was the Saakshar Bharat Mission launched ?

(1) 2007
(2) 2008
(3) 2009
(4) 2010

53. Which of the following is a tax levied and collected by Gram Panchayats ?

(1) Income Tax
(2) Sales Tax
(3) Professional Tax
(4) House Tax

54. The Constitution of India mandates that the elections of the Panchayati Raj should be held regularly every

(1) 2 years
(2) 3 years
(3) 4 years
(4) 5 years

55. Which amendment of the Constitution of India deals with land reforms ?

(1) $76^{th}$
(2) $77^{th}$
(3) $78^{th}$
(4) $79^{th}$

56. Which one of the following States first started the Panchayati Raj Institutions immediately after the $73^{rd}$ Constitutional Amendment Act was passed ?

(1) Karnataka
(2) Bihar
(3) West Bengal
(4) Odisha

52. సాక్షర్ భారత్ మిషన్ ప్రారంభించబడినది

(1) 2007
(2) 2008
(3) 2009
(4) 2010

53. గ్రామ పంచాయితీలు విధించి వసూలు చేసే పన్ను

(1) ఆదాయపు పన్ను
(2) అమ్మకం పన్ను
(3) వృత్తి పన్ను
(4) ఇంటి పన్ను

54. పంచాయితి రాజ్ సంస్థలకి ఎన్ని సంవత్సరాల కొకసారి ఎన్నికలు జరపాలని భారత రాజ్యాంగం నిర్దేశిస్తుంది

(1) 2 సంవత్సరాలు
(2) 3 సంవత్సరాలు
(3) 4 సంవత్సరాలు
(4) 5 సంవత్సరాలు

55. ఏ రాజ్యాంగ సవరణ చట్టం పట్టణ భూసంస్కరణలకి సంబంధించినది

(1) $76^{th}$
(2) $77^{th}$
(3) $78^{th}$
(4) $79^{th}$

56. 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తరువాత మొట్ట మొదటగా ఏ రాష్ట్రం పంచాయితి రాజ్ సంస్థలను ఏర్పాటు చేసినది

(1) కర్ణాటక
(2) బీహార్
(3) పశ్చిమ బెంగాల్
(4) ఒడిషా

57. The Ashok Mehta Committee laid greater emphasis on

(1) Gram Sabha

(2) Mandal Panchayat

(3) Taluka Panchayat Samiti

(4) Zilla Parishad

58. Three-tier system of Panchayati Raj consists of

(1) Gram Panchayat, Panchayat Samiti, Block Samiti

(2) Gram Panchayat, Block Samiti, Zilla Parishad

(3) Block Samiti, Zilla Parishad, Panchayat Samiti

(4) Gram Panchayat, Panchayat Samiti, Zilla Parishad

59. Who was the President of the committee on whose recommendations the Panchayati Raj system was established in India ?

(1) Balwant Rai Mehta

(2) Ashok Mehta

(3) Dr. Iqbal Narayan

(4) Jeevraj Mehta

60. The Panchayati Raj system was first started in India in the States of Rajasthan and

(1) Andhra Pradesh

(2) Uttar Pradesh

(3) Gujarat

(4) Haryana

57. అశోక్ మెహతా కమిటీ దేనికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చినది

(1) గ్రామ సభ

(2) మండల పంచాయతి

(3) తాలుకా పంచాయతి సమితి

(4) జిల్లా పరిషత్

58. మూడంచెల పంచాయతి రాజ్ వ్యవస్థలో ఏ మూడు ఉన్నాయి

(1) గ్రామ పంచాయితీ, పంచాయితి సమితి, బ్లాక్ సమితి

(2) గ్రామ పంచాయితి, బ్లాక్ సమితి, జిల్లా పరిషత్

(3) బ్లాక్ సమితి, జిల్లా పరిషత్, పంచాయితి సమితి

(4) గ్రామ పంచాయితి, పంచాయితి సమితి, జిల్లా పరిషత్

59. ఎవరి అధ్యక్షతన ఉన్న కమిటీ సిఫార్సుల మేరకు మన దేశంలో పంచాయతి రాజ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది

(1) బల్వంత్ రాయ్ మెహతా

(2) అశోక్ మెహతా

(3) డా. ఇక్బాల్ నారాయణ్

(4) జీవరాజ్ మెహతా

60. రాజస్థాన్‌తో పాటుగా మొట్టమొదటగా పంచాయతిరాజ్ వ్యవస్థ ప్రారంభించబడిన మరొక రాష్ట్రం ఏది

(1) ఆంధ్ర ప్రదేశ్

(2) ఉత్తర ప్రదేశ్

(3) గుజరాత్

(4) హర్యానా

61. Drawing is deducted from

(1) Capital
(2) Sales
(3) Purchases
(4) Debtors

62. Article 243-I of the Constitution of India deals with

(1) District Planning Committee
(2) Metropolitan Planning Committee
(3) State Election Commission
(4) State Finance Commission

63. In double entry system, income is measured on the basis of

(1) Matching concept
(2) Consistency concept
(3) Cost concept
(4) Going concern concept

64. Petty Cash Book is used for payment of

(1) Salaries and wages of the staff
(2) Purchase of assets
(3) Small expenses relating to postage and conveyance, etc.
(4) Interest on Capital

65. Sale of office furniture should be credited to

(1) Furniture Account
(2) Sales Account
(3) Cash Account
(4) Purchase Account

61. సొంత వాడకాలను దేని నుండి తగ్గిస్తారు

(1) మూలధనం
(2) అమ్మకాలు
(3) కొనుగోళ్ళు
(4) ఋణగ్రస్తులు

62. రాజ్యాంగంలో 243-I ప్రకరణం దేనికి సంబంధించినది

(1) జిల్లా ప్రణాళిక కమిటీ
(2) మెట్రోపాలిటన్ ప్రణాళిక కమిటీ
(3) రాష్ట్ర ఎన్నికల సంఘం
(4) రాష్ట్ర ఆర్థిక సంఘం

63. జంట పద్దు విధానంలో, ఆదాయ మదింపుకు ప్రాతిపదిక భావన

(1) సమన్వయ/జత పరిచే భావన
(2) ఏకరూపత భావన
(3) వ్యయ భావన
(4) గతిశీల సంస్థ భావన

64. ఈ క్రింది ఖర్చును చిల్లర నగదు పుస్తకం ద్వారా చెల్లిస్తారు

(1) సిబ్బంది జీతాలు మరియు వేతనాలు
(2) ఆస్తుల కొనుగోలు
(3) తపాలా, ప్రయాణ భత్యం వంటి చిన్న ఖర్చులు
(4) మూలధనం పై వడ్డీ

65. కార్యాలయ ఫర్నిచరు అమ్మగా వచ్చిన మొత్తం ఏ ఖాతాకు క్రెడిట్ చేయాలి

(1) ఫర్నిచరు ఖాతా
(2) అమ్మకాలు ఖాతా
(3) నగదు ఖాతా
(4) కొనుగోళ్ళు ఖాతా

66. For the business, Interest on Capital is

(1) Revenue

(2) Expense

(3) Gain

(4) Loss

67. Income earned but not received is shown in

(1) Assets side of the Balance Sheet

(2) Liabilities side of the Balance Sheet

(3) Debit side of Profit and Loss Account

(4) Debit side of Trading Account

68. Credit balance as per Pass Book on 31.3.2013 is ₹ 22,000. Cheques deposited but not cleared amount to ₹ 2,000 and Cheques issued but not presented amount to ₹ 8,000. Balance as per Cash Book should be

(1) ₹ 32,000

(2) ₹ 16,000

(3) ₹ 28,000

(4) ₹ 18,000

69. Goods sold for cash are ₹ 50,000, plus there is 10% sales tax. Sale will be credited by

(1) ₹ 45,000

(2) ₹ 50,000

(3) ₹ 55,000

(4) ₹ 60,000

70. Petty cash book balance is a/an

(1) Liability

(2) Income

(3) Expense

(4) Asset

66. వ్యాపారానికి మూలధనం పై వడ్డీ

(1) ఆదాయం

(2) ఖర్చు

(3) లాభం

(4) నష్టం

67. రావలసిన ఇంకా వసూలు కాని ఆదాయాన్ని దేనిలో చూపుతారు

(1) ఆస్తి, అప్పుల పట్టీలో ఆస్తులు వైపు

(2) ఆస్తి, అప్పుల పట్టీలో అప్పుల వైపు

(3) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపు

(4) వర్తక ఖాతాలో డెబిట్ వైపు

68. ది. 31.3.2013 న పాస్‌బుక్ క్రెడిట్ నిల్వ ₹ 22,000. వసూలు కోసం బ్యాంకులో డిపాజిట్ చేసిన, వసూలు కాని చెక్కులు ₹ 2,000. జారీ చేసిన చెక్కులు, బ్యాంకులో దాఖలు కాలేదు ₹ 8,000. నగదు పుస్తకం ప్రకారం నిల్వ

(1) ₹ 32,000

(2) ₹ 16,000

(3) ₹ 28,000

(4) ₹ 18,000

69. సరకు నగదు అమ్మకాలు ₹ 50,000. 10% అమ్మకం పన్ను కలిపారు. క్రెడిట్ చేయవలసిన అమ్మకాలు

(1) ₹ 45,000

(2) ₹ 50,000

(3) ₹ 55,000

(4) ₹ 60,000

70. చిల్లర నగదు పుస్తకం నిల్వ

(1) అప్పు

(2) ఆదాయం

(3) ఖర్చు

(4) ఆస్తి

**71.** Purchase for cash will result in

(1) Increase in liabilities

(2) Decrease in assets

(3) No change in the total assets

(4) Increase in assets

**72.** The opening stock is overstated by ₹ 10,000 and closing stock is understated by ₹ 15,000. The impact on the net profit of the current year is

(1) ₹ 5,000 overstated

(2) ₹ 25,000 overstated

(3) ₹ 5,000 understated

(4) ₹ 25,000 understated

**73.** Goods purchased for ₹ 80,000; Sales ₹ 60,000; Profit 20% on cost. Closing stock will be

(1) ₹ 40,000

(2) ₹ 10,000

(3) ₹ 20,000

(4) ₹ 30,000

**74.** Goods distributed as free samples is debited to

(1) Advertisement Account

(2) Charity Account

(3) Purchase Account

(4) Goods Account

**75.** In double entry system, to ascertain the arithmetical accuracy of posting and balancing of accounts, the following is prepared :

(1) Cash Book

(2) Journal

(3) Trial Balance

(4) Bank Reconciliation Statement

**71.** నగదు కొనుగోళ్ళ ఫలితం

(1) అప్పును పెంచుతుంది

(2) ఆస్తులు తగ్గుతాయి

(3) మొత్తం ఆస్తులలో ఎటువంటి మార్పు ఉండదు

(4) ఆస్తులు పెరుగుతాయి

**72.** ప్రారంభపు నిల్వ ₹ 10,000 ఎక్కువగా చూపారు మరియు ముగింపు నిల్వ ₹ 15,000 తక్కువగా చూపారు. ప్రస్తుత సంవత్సరంలో నికర లాభంపై ఈ వ్యవహారం యొక్క ప్రభావం

(1) ₹ 5,000 ఎక్కువ చూపినట్లవుతుంది

(2) ₹ 25,000 ఎక్కువ చూపినట్లవుతుంది

(3) ₹ 5,000 తక్కువ చూపినట్లవుతుంది

(4) ₹ 25,000 తక్కువ చూపినట్లవుతుంది

**73.** సరుకు కొనుగోళ్ళు ₹ 80,000; అమ్మకాలు ₹ 60,000 అసలు మీద లాభం 20% అయితే, ముగింపు సరుకు విలువ

(1) ₹ 40,000

(2) ₹ 10,000

(3) ₹ 20,000

(4) ₹ 30,000

**74.** ఉచిత శాంపిళ్ళు కోసం పంచిన సరుకును ఏ ఖాతాకు డెబిట్ చేస్తారు

(1) ప్రకటనల ఖాతా

(2) దాతృత్వ ఖాతా

(3) కొనుగోలు ఖాతా

(4) సరుకుల ఖాతా

**75.** జంట పద్దు విధానంలో ఖాతా పుస్తకాల నమోదు మరియు నిల్వలు తేల్చడంలో దొర్లిన అంకగణిత ఖచ్చితత్వాన్ని కనుక్కోవడానికి ఈ క్రింది దానిని తయారు చేస్తారు

(1) నగదు పుస్తకం

(2) చిట్టా

(3) అంకణా

(4) బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ

76. Salaries paid ₹ 5,000 is shown on credit side of Trial Balance. The debit side of Trial Balance will be

(1) Short by ₹ 5,000

(2) Excess by ₹ 5,000

(3) Short by ₹ 10,000

(4) Excess by ₹ 10,000

77. Contra entry will appear in the Cash Book in the following case :

(1) Cash deposited in the bank

(2) Wages paid

(3) Depreciation on machinery

(4) Purchases on credit

78. Goodwill Account is classified as

(1) Real Account

(2) Nominal Account

(3) Personal Account

(4) Suspense Account

79. Wages Account is classified as

(1) Personal Account

(2) Nominal Account

(3) Real Account

(4) Suspense Account

80. Which Part of the Constitution of India deals with the Co-operative Societies ?

(1) Part IX A

(2) Part IX B

(3) Part IX C

(4) Part IX D

76. ₹ 5,000 జీతాల చెల్లింపు అంకణాలో క్రెడిట్ వైపు చూపబడింది అంకణాలోని డెబిట్ వైపు

(1) ₹ 5,000 తగ్గుతుంది

(2) ₹ 5,000 అధికంగా చూపుతుంది

(3) ₹ 10,000 తగ్గుతుంది

(4) ₹ 10,000 అధికంగా చూపుతుంది

77. నగదు పుస్తకంలో ఎదురు పద్దు ఈ క్రింది సందర్భంలో వేయబడుతుంది

(1) నగదును బ్యాంకులో డిపాజిట్ చేసినప్పుడు

(2) వేతనాలు చెల్లించినప్పుడు

(3) యంత్రాల మీద తరుగుదల

(4) అరువుపై కొనుగోళ్ళు

78. గుడ్‌విల్ ఖాతా ఏ ఖాతా గా వర్గీకరిస్తారు

(1) వాస్తవిక ఖాతా

(2) నామమాత్రపు ఖాతా

(3) వ్యక్తిగత ఖాతా

(4) అనామతు ఖాతా

79. వేతనాలు ఖాతా ఏ ఖాతా గా వర్గీకరిస్తారు

(1) వ్యక్తిగత ఖాతా

(2) నామమాత్రపు ఖాతా

(3) వాస్తవిక ఖాతా

(4) ఆగంతుక ఖాతా

80. రాజ్యాంగంలోని ఏ విభాగము సహకార సంస్థల గురించి ప్రస్తావిస్తుంది

(1) IX A విభాగము

(2) IX B విభాగము

(3) IX C విభాగము

(4) IX D విభాగము

81. The elections to Panchayat Raj Institutions in A.P. are conducted under the superintendence of

